తాసీల్దార్ కార్యాలయంలోప రిశీలిస్తున్నకలె క్టర్ కోయ శ్రీహర్ష

డాటాఎంట్రీప కడ్బందీగాచేప ట్టాలి

- నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష
- తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల తనిఖీ

ధన్వాడ , జనవరి 9: ఓటరు నమో దుతో పాటు ప్రజా పాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ పకడ్బందిగా చేపట్టాలని కలె క్టర్ కోయ శ్రీహర్ష సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని తాసీ ల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మింగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మట్లాడు తూ ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లు ఉంటే వాటిని తొలగించాలని, ఓటరు లిస్టులో పేరు ఉండి మృతిచెందిన వారిని గుర్తించి వారి పేర్లను తొలగించాలని సూ చించారు. ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా యువతను ప్రోత్సహించాల న్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాల యాన్ని సందర్శించి ప్రజాపాలన దరఖా స్తుల డాటా ఎంట్రీని పరిశీలించారు. ఈ నెల 17 వరకు డాటా ఎంట్రీ పూర్తి చేయా లని అదేశించారు. కార్యాక్రమంలో తాసీ ల్దార్ సింధుజా, ఎంపీడీవో విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో...

మరికల్, జనవరి 9: మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ కొనసాగుతున్నది. రెండు రోజుల నుంచి ముడు వేలకు పైగా దరఖా స్తులను ఎంట్రీ చేసినట్లు ఎంపీడీవో శ్రీని వాసులు తెలిపారు. డాటా ఎంట్రీని తాసీ ల్దార్ సునీత, ఎంపీవో పావని పరిశీలిస్తు న్నారు. ఈ నెల 17 వరకు మండలంలోని వివిధ గ్రామల నుంచి వచ్చిన 11 వేలకు పైగా దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి చేస్తా మని తెలిపారు.

పర్యాటక కేంద్రంగా నర్సిరెడ్డి రిజర్వాయర్

ప్రిన్సిపాల్‌తోమా ట్లాడుతున్నఅద నపుకలె క్టర్ మయాంక్ మిట్టల్

మక్తల్ టౌన్, జనవరి 9: మక్తల్ నియో జకవర్గంలోని చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మిగులు భూమిలో పర్యాటక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు నారాయ ణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. మంగళవారం ఆయన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి సంగం బండ రిజర్వాయర్ వద్ద స్థలాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రిజర్వాయర్ అతిథి గృహంలో ప్రస్తుతం సాంఘిక సంక్షేమ బాలికల పాఠ శాల, కళాశాల కొనసాగుతుందని అందు లో సరిపడ వసతులు లేక విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అద నపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మక్త ల్‌కు గతంలో డిగ్రీ కళాశాల మంజూరైనా భవనం లేక ఇంకా ఏర్పాటు చేయలేదన్నా రు. రిజర్వాయర్‌కు సంబంధించిన అతిథి గృహ సముదాయంలో ఖాళీగా ఉన్న భవ నాలను డిగ్రీ కళాశాలకు కేటాయించాలని కోరారు. అందుకు అదనపు కలెక్టర్ స్పంది స్తూ అతిథి గృహం భవనంలో డిగ్రీ కళా శాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. చిట్టెం నర్సిరెడ్డి రిజర్వాయర్ పరిధిలో 150 మీటర్ల బం డను తొలగించి కెనాల్ నిర్మాణ పనులు ప్రారంభించేముందు నిర్వాసితులకు ప్రభు త్వం నుంచి అందాల్సిన నష్టపరిహాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామ న్నారు. రిజర్వాయర్ పరిధిలో మిగిలి ఉన్న భూమిలో పర్యాటక కేంద్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుం దని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్ర మంలో నాయకులు బాలకృష్ణారెడ్డి, లక్ష్మీ రెడ్డి, బాల్‌రెడ్డి, సిద్దు రెడ్డి, చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రోనిపల్లిచెరు వుపరి శీలన

- అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

ధన్వాడ, జనవరి 9: మండలంలోని మంత్రోనిపల్లి చెరువును మంగళ వారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్‌కుమార్ పరిశీలించారు. చెరువులో కొందరు అక్రమంగా బోరు వేయడంతో పాటు చెరువును కబ్జా చేయాలని చుశారని గ్రామ సర్పంచ్ ఫిర్యాదు మేరకు ఆయన చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువు ఎఫ్‌టీఎల్‌ను సంకాంత్రి పండుగ తర్వాత గుర్తించి హద్దులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అప్పటి వరకు చెరువులో ఎలాంటి పనులు చేపట్టరాదని ఆదేశించారు. ఆయన వెంట తాసీల్దార్ సింధుజా, సర్పంచ్ శాంతమ్మ, గ్రామస్తులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

తేది:08-01-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడమేమనగా నా క్లయింటు శ్రీ బాదం మన్యం శెట్టి తండ్రి బి. వెంకటయ్య వృత్తి వ్యాపారము, నివాసము ఇంటి నెం. 1-247/ఎ, బాదేపల్లి గ్రామము, జడ్చర్ల మండలము, మహబూబ్నగర్ జిల్లా గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము, బాదేపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్లు 61/EE, 61/U, 61/RU, 61/1UU, 61/1AA, 61/1E, 61/1RU, 62/1EE, 62/1UU, 62/1U, 62/1RUU, 62/2UU, 62/1AA, 62/1E, 62/1RU, 30/1A మరియు 30/E యందలి ప్లాట్ నెం. 25 మరియు 26 విస్తీర్ణము, 400-00 చదరపు గజములు గల ప్లాట్లకు నా క్లయింటు యజమాని. పై కనబరచిన ప్లాట్లకు సంబంధించిన లింకు దస్తావేజు నెం. 581/2003, ఎస్.ఆర్.ఒ. జడ్చర్ల, ప్రస్తుతము నా క్లయింటు ఆధీనములో లేదు. పై కనబరచిన లింకు డాక్యుమెంటుకు సంబంధించి ఎవరికైనా ఏలాంటి అభ్యంతరాలు, అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి (5) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలుపగలరని ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

పై ప్లాటుకు హద్దులు:

తూర్పు: 30 ఫీట్ల వెడల్పు రోడ్డు, **పడమర**: ప్లాటు నెం.40, 39
ఉత్తరం: ప్లాటు నెం. 27, **దక్షిణము**: 30 ఫీట్ల వెడల్పు రోడ్డు

GOPAL JHAWAR, Advocate
 # 30-141, Venkateshwara Colony,
Jadcherla-509301, Mahabubnagar Dist.
Cell : 9291211196

ఉజ్జల్లి ఆర్‌అండ్‌ఆర్ కేంద్రం సందర్శన

మాగనూర్, జనవరి 9: మండలం లోని ఉజ్జల్లి ఆర్‌అండ్ ఆర్ కేంద్రాన్ని మం గళవారం నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ సెంటర్ వివ రాలను తెలుసుకొని మాట్లాడుతూ ప్రస్తు తం సంగంబండలో నిర్వాసితులకు పరిహా రం చెల్లింపులు కొనసాగుతున్నాయని త్వరలోనే ఉజ్జల్లి గ్రామంలో కూడా అంద జేస్తామని తెలిపారు.

అక్షింతల పంపిణీ

మరికల్, జనవరి 9 : మండలంలోని అప్పంపల్లి లో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వ ర్యంలో మంగళవారం అయోధ్య శ్రీరా ముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశా రు. కార్యాక్రమంలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ప్రముఖ MK హాస్పిటల్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ నందు రిసెప్షన్ నిస్ట్, ఫార్మసిస్ట్, హౌస్ కీపింగ్, నర్సింగ్ స్టాఫ్, మరియు సూపర్‌వైజర్ కావలెను. Cell: 8328035779, 9311080108
NT-MBNR

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి।।. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

వసతులు కల్పించాలని విద్యార్థుల నిరసన

అడ్డాకులపా ఠశాలలో మూత్రశాలకు వెళ్లేందుకుక్యూ కట్టిన విద్యార్థినులు

మౌలికవస తులుకల్పి ంచాలనిబైఠా యించిని రసనవ్యక్తం చేస్తున్న బాలికలు

మూసాపేట(అడ్డాకుల), జనవరి 9 : అడ్డాకుల మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో విద్యార్థులు మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో నెలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లడుతూ పాఠశా లలో 500 మంది ఉండగా అందులో 300 మంది వరకు విద్యార్థినులు ఉన్నారన్నారు. కాగా పాఠశాలలో బాలికలకు రెండు మరుగుదొడ్లు ఉండగా అందులో ఒ కటి నిరుపయోగంగా ఉందన్నారు. బాలురులకు రెం డు మరుగుదొడ్లు ఉన్నాయన్నారు. బాలుర, బాలికల మరుగుదొడ్లు రెండు ఒకే చోట ఉండడంతో విరామ సమయంలో తీవ్రఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు ఉపాధ్యాయులకు తెలిపినా ఎవరూ పట్టిం చుకోవడం లేదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. వెంటనే పాఠశాలలో మౌళిక వసతుల సమస్య పరిష్క రించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి టోర్నీలో సత్తాచాటాలి

- డీవైఎస్‌వో శ్రీనివాస్
- రాష్ట్రస్థాయి టోర్నీకి జిల్లా కబడ్డీ జట్ల పయనం

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 9: రాష్ట్ర స్థాయి టోర్నీలో సత్తాచాటి విజేతగా నిలువాలని డీవైఎస్‌వో శ్రీనివాస్ జిల్లా కబడ్డీ జట్టుకు సూచించారు. గజ్వేల్‌లో ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ టోర్నీలో పాల్గొనే జిల్లా జట్టు మంగళవారం తరలి వెళ్లింది. ఈ సందర్భంగా స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన క్రీడాకారులను అభినందించి మాట్లా డుతూ క్రీడాకారులకు క్రమశిక్షణ ముఖ్యమని, నిరంతర సాధ నతోనే క్రీడల్లో రాణిస్తారన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు నిరంతరం అండగా ఉంటామని తెలిపారు. జిల్లా క్రీడాకా రులు రాష్ట్ర, జాతీయస్థాయి ఎదగాలని ఆకాక్షించారు. క్రీడా కారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడాకోటలో ఉద్యోగ అవకాశలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి కురుమూర్తి, చైర్మన్ శ్రీరాము లు,ట్రెజరర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు బాలరాజు, కోచ్‌లు కవిత, మల్లేశ్, మేనేజర్లు పాపరాయు డు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల వనభోజనాలు

మహబూబ్‌నగర్ టౌన్,జనవరి 9: మహబూబ్‌నగర్ ఆర్టీసీ ఉద్యోగులు మంగళవారం వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు వివిధ క్రీడా పోటీ లు నిర్వహించి డీఎం సుజాత బహుమతులు అందజే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులు నిరం తరం విధి నిర్వహణలో ఒత్తిడికి గురవుతుంటారని ఇలాంటి కార్యక్రమాలతో మానసిక ఉల్లాసంతో పాటు ప్రశాంతత లభి స్తుందని అన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశా రు. కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కందూరులో చిరుత సంచారం

- రైతుల భయాందోళన

మూసాపేట(అడ్డాకుల), జనవరి 9 : అడ్డాకుల మండలం కందూరు గ్రామం సమీపంలో మంగళవారం రాత్రి చిరుత కనిపించడంతో రైతులు భయాందళన గురయ్యారు. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గొల్ల చెన్నయ్య కౌలు భూమిలో సాగు చేసిన వేరు శనగ పంటకు రోజువారిగా మంగళవారం రాత్రి కాపలాకు వెళ్లాడు. అయితే పొలం గుట్టను అనుసరించి ఉండడంతో అక్కడికి చిరుత రాగా భయాందోళనతో కేకలు వేసుకుంటూ సమీప రైతుల వద్దకు వెళ్లారు. వారంతా కలిసి వెళ్లి చూడగా చిరుత అక్కడే ఉండ డాన్ని గమనించి సర్పంచ్ శ్రీకాంత్‌కు సమచారం ఇచ్చినట్లు తెలిపారు. ఆయన ఆటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు ఉదయం వచ్చి చూస్తామని అన్నారన్నారు. చిరుత చాలా సమయం నుంచి అక్కడే ఉందని చెప్పినా అధికారులు రాక పోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిరుతను బంధించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజాదర్బార్‌ని ర్వహించినఎ మ్మెల్యే

సమస్యలుతె లుసుకుంటున్నఎమ్మెల్యేఅని రుధ్‌రెడ్డి

జడ్చర్ల, జనవరి 9: నియోజకవర్గ ప్రజా సమస్యలపై మంగళవారం ఎమ్మె ల్యే అనిరుధ్‌రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పా టు చేసిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే అని రుద్‌రెడ్డి పాల్గొని ప్రజల నుంచి విన తులు స్వీకరించారు. తాసీల్దార్ సత్యనా రాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ పాల్గొని, ఒక్కొక్కరిని పిలిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమ స్యల పరిష్కారం కోసం అధికారులను అక్కడికి పిలిచి భూసమస్యలు ఉంటే తాసీల్దార్‌కు, మున్సి పాలిటీ సమస్యలను కమిషనర్ ద్వారా పరిష్కరిం చేందుకు ఫిర్యాదులను ఇచ్చిన వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలు సుకునేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలి పారు. అయితే ఈ కార్యక్రమంలో వినతులు ఇవ్వ డానికి వచ్చిన వారికి ముందుగా టోకన్‌లు ఇవ్వ నున్నామని, వారి సమస్యలను పూర్తిగా వింటా మన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరి గినప్పుడు సరియైన సమయంలో ఆసుపత్రులకు చేరలేక చాలా మంది చనిపోతున్నారని, అందు కోసం ట్రామా కేంద్రలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరినట్లు తెలిపారు. అందుకు స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ రహదారులపై ప్రతి 30కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలి పినట్లు వివరించారు. జడ్చర్లలోని వంద పడకల దవాఖానలో సరిపడా సిబ్బందిలేరని, వెంటనే నియమించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరినట్లు తెలిపారు.

రక్తదానం సామాజికబా ధ్యత

- పీయూ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్

పాలమూరు, జనవరి 9: ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం సామాజిక బాధ్యత అని పీయూ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ అన్నారు. మంగళ వారం పాలమూరు విశ్వవిద్యాలయంలో ఎన్ఎ స్ఎస్, రోటరీగ్లోబల్ ఛాంపియన్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శిబిరా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రక్తదానం మహాదానమన్నారు. ఆరోగ్యం గా ఉన్న యువతీ, యువకులు స్వచ్ఛందంగా మూడు నెలలకోసారి విధిగా రక్తదానం చేయాలని సూచించారు. దీనివల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడిన వారమౌతమన్నారు. రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు మాట్లాడుతూ తరచుగా రక్తదానం చేయడం వల్ల శరీరంలో చక్కె ర నిల్వలు స్థిరంగా ఉంటాయని,అందువల్ల మని షి ఆరోగ్యాంగా ఉంటారన్నారు. ఈ శిబిరం ద్వా రా 100 యూనిట్ల రక్తం సేకరించినట్లు ఎన్ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డా.ప్రవీణ తెలిపారు. కార్యక్ర మంలో పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణయ్య, లిబర్టీ ఫౌండేషన్ సభ్యులు అహ్మద్‌షరీఫ్, వెంకటరావు, డా.వెంక టరాఘవేంద్ర, డా.అర్జున్‌కుమార్ పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల

పాలమూరు,జనవరి 9: స్థానిక ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో గత నవంబర్, డిసెంబర్‌లో నిర్వహిం చిన మొదటి,మూడవ,ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను మంగళవారం సాయంత్రం పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.ఎల్.బి.లక్ష్మీకాంత్‌రాథోడ్ విడుదల చేశారు. ఫలితాల్లో మొదటి సంవత్సర విద్యార్థులు 987 మంది విద్యార్థులకు గాను 338, మూడవ సెమిస్టర్‌లో 958 మందికి గాను 445 మంది, ఐదవ సెమిస్టర్‌లో 927 మందికిగాను 894 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిం చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మావతి, పరీక్షల నియంత్రణాధికారి డా.రాములు, డా.మలికార్జున్, డా.సూర్యనారాయణ, డా.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌కు సాగునీటి వసతి కల్పిస్తాం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, జనవరి 9: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఊట్కూర్ మండలానికి సాగునీటి వసతి కల్పించి పంట పొలాలను సస్యశామలం చేస్తా మని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని పులిమామిడిలో గ్రామపంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ సూరయ్యాగౌడ్ అధ్యక్షతన ఏర్పా టు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రక టించిన ఆరు గ్యారెంటీ పథకాలు పేదల జీవితాల్లో కొత్త వెలుగులు ప్రసాదిస్తుందన్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ వనజ, మాజీ ఎంపీపీ మణెమ్మ, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి, నాయకులు కార్తీక్ రెడ్డి, జనా ర్దన్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, రవికుమార్ యాద వ్, యజ్ఞే శ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తాం

మక్తల్ అర్బన్, జనవరి 9: వ్యాపారుల ఇబ్బందులు పరిష్కరిస్తామని అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నా రు. మంగళవారం మక్తల్ పట్టణంలోని గుర్లపల్లి రోడ్డు కిరాణా జనరల్ కాన్ఫెసరీ అసోసియేషన్ బిల్డింగ్‌లో కిరాణా అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మక్తల్ పట్టణం వ్యాపార పరంగా ముందుండే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు రవికుమార్, నూర్ పాషా, రఘు ప్రసన్న భట్, పవన్ కుమార్, విజయ్‌కుమార్, రవూఫ్, హరికృష్ణ, సత్యనారాయణ, మోహన్ రెడ్డి, బిలకంటి శ్రీనివాస్, శివరాం, మైపాల్ రెడ్డి, నీలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పులిమామిడిలోవాట ర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

కందులు @ 8,951

జడ్చర్ల, జనవరి 9: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో కందులకు మంగళవారం అత్య ధికంగా క్వింటా రూ.8,951ధర పలికింది. బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌కు కందులు, ధాన్యం, మొక్కజొన్న, వేరుశనగ, ఉలువలు అమ్మకానికి వచ్చాయి. మార్కెట్‌కు 121క్విం టాళ్ల కందులు అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.8,951, కనిష్ఠంగా రూ.8,056, మధ్యస్తంగా రూ.8,811 ధర పలికింది. అదేవిధంగా 160 క్వింటాళ్ల ఆర్ఎ న్ఆర్ రకం ధాన్యం రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.3,149, కనిష్ఠంగా రూ.2,739, మధ్య స్తంగా రూ.3,109 ధర పలికింది. 34క్విం టాళ్ల మొక్కజొన్న అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.2,278, కనిష్ఠంగా రూ.2,246, మధ్యస్తంగా రూ.2,278 ధర పలికింది. అలాగే 8క్వింటాళ్ల హంస ధాన్యం అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.1,866, 665క్వింటాళ్ల వేరుశనగ అమ్మ కానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.8,109 ధర పలికింది. అలాగే 140క్వింటాళ్ల శ్రీరాం గోల్డ్ ధాన్యం అమ్మకానికి రాగా, క్వింటా గరి ష్ఠంగా రూ.3,109, క్వింటా ఉలువలు అమ్మ కానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.6,417ధర పలికింది.

యాసంగిలో ఆముదంతో అధికలాభాలు

- భారతీయ నూనెగింజల పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు

గంగాపూర్ వద్ద క్షేత్రదినోత్సవంని ర్వహిస్తున్న శాస్త్రవేత్తలు, రైతులు

జడ్చర్ల, జనవరి 9: యాసంగిలో ఆముదం పంటను సాగుచేయడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందవచ్చని భారతీయ నూనెగిం జల పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు లావణ్య, సురేశ్ తెలిపారు. జడ్చర్ల మండలంలోని గంగాపూర్ శివా రులో గల ఆయిల్‌పాం తోటలో వేసి న ఆముదం సాగుపై క్షేత్ర దినోత్సవా న్ని మంగళవారం పాలెం ప్రాంతీ య పరిశోధన కేంద్రం ఆముదం విభా గం శాస్త్రవేత్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయిల్‌పాంలో వేసిన ఆముదం పైరును పరిశీలించా రు. యాసంగి పంటగా ఆరుతడితో ఆముదం సాగు చేయడాన్ని శాస్త్రవే త్తలు అభినందించారు. లాభసాటిగా పండిస్తున్న రైతు అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో భారతీయ నూనెగిం జల పరిశోధనస్థానం ప్రధాన శాస్త్ర వేత్త డాక్టర్ లావణ్య, సురేశ్ శాస్త్రవే త్తలు మాట్లాడుతూ యాజంగిలో ఆముదం పంటను లాభసాటిగా ఏవి ధంగా సాగుచేయాలి, అనువైన రకా లు, సంకరాలు, ఆముదం ఉపయో గం, మార్కెటింగ్ సదుపాయాల గురించి రైతులకు వివరించారు. పాలెం పరిశోధనాస్థానం శాస్త్రవేత్త మల్లారెడ్డి మాట్లాడుతూ యాసం గిలో ఇతర పంటలతో పోలిస్తే ఆము దం సాగుకు అయ్యే ఖర్చు తక్కువగా ఉంటుందని, అధిక దిగుబడి వస్తా యన్నారు. అందుచేత రైతులు ఒకే రకమైన పంటలను వేయకుండా పంటమార్పిడి చేయాలని సూచించా రు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వాణిశ్రీ, నళిని, సదయ్య, ఈశ్వరరెడ్డి, దివ్యవాణి, ఏరువాక కోఆర్డినేటర్ భారతిభూషణ్, జడ్చర్ల ఏవో గోపినాథ్, ఏఈవో గౌస్, మాజీ సర్పంచ్ అనంతరెడ్డి, జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి: డీఈవో

విద్యార్థులతో మాట్లాడుతున్నడీ ఈవోర వీందర్

రాజాపూర్, జనవరి 9: పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలి తాలు సాధించాలని డీఈవో రవీందర్ పేర్కొన్నారు. మంగళ వారం మండలంలోని రంగారెడ్డిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మంచి మార్కు లు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా మనసు పెట్టి చదువుకోవా లని సూచించారు. చదువులో వెనుకబడిన ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, పుష్పలత, నాగయ్య, లక్ష్మీ, రవి, శంకర్‌రావు, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్థమయ్యేలా బోధించాలి

జడ్చర్లటౌన్, జనవరి 9: తరగతి గదుల్లో విద్యార్థులకు అర్థమ య్యేలా బోధించాలని జడ్చర్ల ఎంఈవో మంజులాదేవి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని జడ్చర్ల జెడ్పీ హైస్కూల్‌లో మంగళ వారం స్కూల్ కాంప్లెక్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడారు. విద్యాబోధనలో ఉపాధ్యా యులు నూతన పద్ధతులు అవలంభించాలని చెప్పారు. ఈ సంద ర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాదిరి పాఠ్యాంశాన్ని బోధిం చారు. కార్యక్రమంలో స్కూల్‌కాంప్లెక్స్ ఇన్‌చార్జ్ సయ్యద్ మైనో ద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

బాలానగర్, జనవరి 9: మండల కేంద్రంలో ఈనెల 5న(శు క్రవారం) రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వైస్ ఎంపీపీ వెంకటచారి మంగళవారం ప్రకట నలో పేర్కొన్నారు. ప్రమాదంలో అగ్రహంతో చెలరేగిన ఘర్షణలో పోలీసులపై పలువురు దాడి చేశారని, సీసీ కెమెరాలను పరిశీలించి పుటేజీ ఆధారంగా కేసులు నమోదు చేయాలని కోరారు. అలాగే హైవే రోడ్డుపై ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

రైతులకు కరెంట్ సమస్యలు రానివ్వం

రాజాపూర్, జనవరి 9: మండలంలోని రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చేస్తామని ఏడీఈ తవుర్యానాయక్ అన్నా రు. మంగళవారం మండలంలోని నర్సంపల్లితండాలో రైతుల ఫిర్యాదు మేరకు విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం నూతన పోల్స్ వేసినట్లు తెలిపారు. అలాగే తండాలో లూజ్‌పోల్ వైర్లు సరిచేశామన్నారు. అన్నిగ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరి ష్కరిస్తామన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

రాజాపూర్, జనవరి 9: మండలంలోని తిర్మలాపూర్‌లో శ్రీఆం జనేయ స్వామి ఆలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన మల్ల య్య రూ.50వేలు, నర్సింహులు రూ.11వేలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు మంగళవారం విరాళం అందించారు. కార్యక్ర మంలో మహిపాల్‌రెడ్డి, పుల్లారెడ్డి, నర్సింహులుగౌడ్, చంద్రయ్య, శ్రీనివాస్, విష్ణు, నర్సింహులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మిడ్జిల్, జనవరి 9: దుందుభీ వాగు నుంచి అక్రమంగా ఇసు కను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివనాగేశ్వర్ తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున మిడ్జిల్‌లోని దుందుభీ వాగు శివారు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు.

జాతీయస్థాయి పోటీలకు సురారం విద్యార్థిని

కోయిలకొండ, జనవరి 9: మండలంలోని సురారం ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతికి విద్యార్థి కే.మౌనిక జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ం మల్లికార్జున్ తెలి పారు. ఈ నెల 10నుంచి 15 వరకు రాజస్తాన్‌లో జాతీయ స్థా యి పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టులో మౌనిక పాల్గొననున్న ట్లు తెలిపారు. ఈ సందర్భంగా మౌనిక, పీఈటీ శ్రీనివాస్‌ను సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సన్మానించారు.

డీసీఎం, బైక్ ఢీ: యువకుడు మృతి

కోయిలకొండ, జనవరి 9: డీసీఎం, బైక్ ఢీ కొనడంతో ఓ యువకుడు మృతి చెందగా మరొకరికి త్రీవ గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై విజయభాస్కర్ కథనం మేరకు దామరగిద్ద మండలం నర్సపూర్ పోస్టాఫీస్‌లో బీపీఎంగా విధులు నిర్వహించే నీరుపల్లి ఆకాశ్ (22) అతని స్నేహితుడు నవీ న్ జిల్లా కేంద్రం నుంచి మద్దూర్‌కు బైక్‌పై వెళ్తుండగా మండలం లోని రాంపూర్ వద్ద అతవేగంగా వస్తున్న డీసీఎం ఢీ కొట్టడంతో ఆకాశ్ తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. నవీన్‌కు గాయలు కావడంతో చికిత్స కోసం జిల్లా దవాఖానకు తరలిం చారు. మృతుడి తండ్రి నిరుపల్లి తిమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డీటీసీకి అదనపు బాధ్యతలు

హైదరాబాద్, జనవరి 9(నమస్తే తెలంగాణ): మహబూబ్‌న గర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్(డీటీసీ) దుర్గా ప్రమీళకు నల్గొండ డీటీసీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి

మద్దూర్(కొత్తపల్లి), జనవరి 9: అనుమానాస్పద స్థితిలో విద్యా ర్థి మృతి చెందిన ఘటన మద్దూర్ మండల పల్లెర్ల గ్రామం లో మంగళవారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు మద్దూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవ త్సరం చదువుతున్న విద్యార్థి సురేశ్ (16)ఆదివారం సాయంత్రం నుంచి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు సోమవారం మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం పల్లెర్ల శివారులో చెట్టుకు ఉరేసుకొని మృతి చెందినట్లు గుర్తించారు.

'స్వామినారాయణ్'లో సంక్రాంతి సంబురాలు

జడ్చర్లటౌన్, జనవరి9: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ స్వామి నారాయణ్ గురుకుల పాఠశాలలో మంగళవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. సర్వదర్శన్ దాస్ స్వామీజీ జ్యోతి ప్రజ్వలనతో సంబురాలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. అలాగే గో పూజ, భోగిమంటలు, గాలిపటాల పోటీ నిర్వ హించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

విశిష్ట పురస్కారానికి పీయూ ప్రొఫెసర్

పాలమూరు, జనవరి 9: పాలమూరు విశ్వవిద్యాలయ మైక్రో బయాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ పిండి పవన్‌కుమార్ మైక్రోబయాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా ఫెలో అవార్డుకు ఎంపికై నట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్ పిండి పవ న్‌కుమార్ మైక్రో బయాలజీలో చేసిన వివిధ పరిశోధనలకుగాను మైక్రోబయాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా ఫెలో అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. పీయూ ప్రొఫెసర్ మైక్రోబయాలజీ విభాగంలో దేశంలో అత్యున్నత పురస్కారానికి ఎంపిక కావడంపై ఉపకుల పతి లక్ష్మీకాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు, అధ్యా పకులు అభినందనలు తెలిపారు.